విశాఖపట్నం
ఆంధ్రప్రభ

## పంట మార్పిడి విధానంతో మంచి దిగుబడి సాధించాలి

**రోలుగుంట, ఫిబ్రవరి 21 (ఇ.ఎన్.ఎన్) :** మండలంలో సమిద స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో గుర్రంపేట, రోలుగుంట, కంచుగుమ్మల, గర్నికం, మేడివాడ గ్రామాలకు చెందిన రైతు ప్రతినిధులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.వీరభద్రరావు మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించి మంచి దిగుబడి సాధించాలని, అదేవిధంగా ఆరుతడి పంటలలో నీటి యాజమాన్య పద్ధతులను పాటించి భూగర్భ జలవనరులను పొదుపుగా వాడుకోవాలని, అదేవిధంగా రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువుల వినియోగం అలవాటు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేసారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా మంచి దిగుబడి సాధించాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతుప్రతినిధులు, ఆదర్శరైతులు పాల్గొన్నారు.



విశాఖపట్నం
ప్రజాశక్తి
8 పేజీలు
సోమవారం 22-2-2010

## 'పంట మార్పిడి విధానం అనుసరించాలి'

ప్రజాశక్తి - రొలుగుంట

రైతులు పంట మార్పిడి విధానం అనుసరించి మంచి దిగుబడి సాధించాలని నమిధ న్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు అన్నారు. మండలంలో కంచుగుమ్మల, గుర్రంపేట, రోలుగుంట, రావికమతం మండలం మేడివాడ, గర్నికం గ్రామాల్లో నమిధ ఆధ్వర్యంలో రైతు నదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. ఆరుతడి పంటల్లో నీటి యాజమాన్య పద్ధతులను పాటించి భూగర్భ వనరులను పొదుపుగా వాడుకోవాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా మంచి దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బండారు సత్యనారాయణ, మడ్డు శ్రీరామ్మూర్తి, పరవాడ నారాయణదొర, గుర్రంపేట అప్పలనాయుడు పాల్గొన్నారు.

శ్రీ దినపత్రిక

# సూర్య

## విశాఖ జిల్లా

22 ఫిబ్రవరి 2010 | సోమవారం | పేజీలు 12


## గుర్రంపేటలో రైతు సదస్సు

రోలుగుంట : మండలంలోని రోలుగుంట, కంచుగుమ్మల, గుర్రంపేట, గర్భికం, మేడివాడ గ్రామాలకు చెందిన రైతులతో సమిద స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో రైతు సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంస్థ కార్యదర్శి వీరభద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి విధానం అనుసరించి మంచి దిగు బడి సాధించాలని , అదేవిదంగా ఆరుతడి పంటలతో నీటి యాజమన్యా పద్దతులను పాటించి భూగర్భ జల వనరులను పొదుపుగా వాడుకోవాలని రైతులకు సూచించారు. అదునిక వ్యవసాయ పద్దతుల ద్వారా మంచి దిగుబ డులు సాధించాలని ఆయన కోరారు.




# విశాఖపట్నం

# ప్రజాశక్తి

8 పేజీలు | శుక్రవారం 5-2-2010


## పంట మార్పిడితో గిట్టుబాటు ధర

ప్రజాశక్తి-రోలుగుంట

పంటలు మార్పుచేయడం ద్వారా గిట్టుబాటు ధర వస్తుందని నాబార్డు ఎజిఎం ఉదయభాష్కర్ అన్నారు. నిత్యం ఒకే రకమైన సేద్యం చేయడం వల్ల ఆశించిన ధర రాదన్నారు. మండలంలోని గుర్రంపేటలో సమిధ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ఒకే విధమైన పంటలు వేయకుండా ప్రత్నామ్నాయ పద్ధతిలో కూరగాయలు, పండ్లతోటలు వంటివి సాగుచేయాలన్నారు. దీని వల్ల అన్ని రకాల పంటలపైనా యాజమాన్య పద్ధతులు కూడా తెస్తుస్తాయన్నారు.

సూర్య

విశాఖ జిల్లా

శుక్రవారం 5 ఫిబ్రవరి 2010 పేజీలు 16


## ఆధునిక పద్ధతుల్లోనే

# వ్యవసాయం చేయాలి

రోలుగుంట, మేజర్‌న్యూస్ : ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని నాబార్డు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉదయ్‌భాస్కర్ అన్నారు. మండలంలోని గుర్రంపేటలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అదే విధంగా తక్కువ నీటి వినియోగంలో పంటలు పండించాలని సూచించారు. ఆర్‌జీవిన్ సంస్థ ద్వారా కొంత మంది రైతులను ఎంపిక చేసి వారికి శిక్షణ కార్యక్రమాలు ఇచ్చేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం ఆర్‌జీవీఎన్ ప్రతినిధి గోవిందరావు మాట్లాడుతూ నాబార్డు నిబంధనలకు అనుకూలంగా కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమిద సంస్థ కార్యదర్శి వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



రైతులనుద్దేశించి మాట్లాడుతున్న నాబార్డు ఏజీఎం ఉదయ్‌భాస్కర్

నర్సీపట్నం జోన్
ఆంధ్రజ్యోతి
సోమవారం 22-2-2010 5

# పర్యావరణాన్ని పరిరక్షించండి

నర్సీపట్నం, ఫిబ్రవరి 21(ఆన్‌లైన్): సమిద స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రోలుగుంట గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. పర్యావరణ పరిరక్షణ, సేంద్రీయ ఎరువుల వినియోగం తదితర అంశాలు గురించి సమిద కార్యదర్శి వీరభద్రరావు వివరించారు. చెట్లు నాటడం, కరపత్రాలు ప్రచారం, వీడియో ప్రదర్శనలు ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ధరిత్రి సంస్థ కార్యదర్శి నానాజీ, ఎస్ఆర్‌డీఎస్ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 24|7
విశాఖపట్నం
బుధవారం 24-2-2010

# పంట మార్పిడితో అధిక దిగుబడులు

రోలుగుంట, న్యూస్‌లైన్ :

పంట మార్పిడి విధానం ద్వారానే దిగుబడులు సాధించవచ్చునని సమిద స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు పేర్కొన్నారు. మండలంలో కంచుగుమ్మలలో సమిధ అధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఇక్కడ ఆయన పంట దిగుబడులు, అందుకోసం రైతులు పాటించవలసి జాగ్రత్తలపై పలు సూచనలిచ్చారు. ఆరుతడి పంటల్లో నీటి యాజమాన్య పద్ధతులను పాటించి భూగర్భ జల వనరులను పొదుపుగా వాడుకోవాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి తద్వారా దిగుబడులు సాధించుకోవాలని సూచించారు.

ఈ సదస్సులో పరవాడ నారాయణదొర, బండారు శ్రీను, మద్ది శ్రీరామ్మూర్తి, గుర్రంపేట, రోలుగుంట గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. దీనికి ముందు గత వారంలో రావికమతం మండలం మేడివాడ, గర్నికం గ్రామాల్లో ఈ సదస్సులు నిర్వహించామని కార్యదర్శి వీరభద్రరావు తెలిపారు.